సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM

సోమవారం 15-11-2010

# లాలాజల వ్యాధులకు ఆధునిక చికిత్స



జ్యోతి వెలిగిస్తున్న డాక్టర్ ఫ్రాన్సిస్‌మార్కల్

రాణిగంజ్, న్యూస్‌లైన్: లాలాజల గ్రంధుల వ్యాధులకు అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయిని జెనీవాకు చెందిన డాక్టర్ ఫ్రాన్సిస్‌మార్కల్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి, ఆలారింగాలజీ ఆప్ . ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో సైలెండోస్కోపిపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ లాలాజల గ్రంధుల వ్యాధుల చికిత్సకు సైలెండోస్కోపీ విధానం ఎంతో ప్రయోజనకంగా ఉంటుందన్నారు. యశోదా ఆస్పత్రి ఎండీ డాక్టర్ జీఎస్ రావు మాట్లాడుతూ గతంలో పాలియోగ్రఫీ, ఎంఆర్, సిటీస్కాన్ తదితర పద్ధతుల ద్వారా ఈ వ్యాధి నిర్ధార ణ చేసేవారని,సైలెండో స్కోపీ ద్వారా వ్యాధి నిర్ధారణతోపాటు చికిత్స కూడా సులభమైందన్నారు.యశోదా ఆస్పత్రి ఈఎన్‌టీ హెచ్‌ఓడీ డాక్టర్ డీఎస్ దీన్‌దయాళ్ తదితరులు పాల్గొన్నారు.